అక్షర దర్శిని
కథనానికి స్పందన

02

RNI: APTEL/26/A8235

అక్షర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

అక్షర దర్శిని

దినపత్రికలో పని చేయడానికి అనుభవం కలిగిన, జర్నలిజంపై ఆసక్తి ఉన్న రిపోర్టర్లు కావలెను. కొత్త వారికి కూడా అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

9912808090
8374168090

నెల్లూరు | సంపుటి - 1 | సంచిక -32 | ఆదివారం 01 నవంబర్ 2026 | ఎడిటర్: కడియాల చిన్మయరెడ్డి | పేజీలు : 4 | వెల : 2/-

పెంచలకోనలో వైభవంగా సహస్ర దీపాలంకరణ సేవ

- 100 గొడుగులతో తిరుచ్చి సేవ..
- దేవస్థానానికి రూ.4.14 లక్షల ఆదాయం

పెంచలకోన,(అక్షర దర్శిని): రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటలకు స్వామివారికి అభిషేకం, ఉదయం 10.30 గంటలకు కళ్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత శ్రీ నరసింహస్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవ జరిపించారు. భక్తులు సమర్పించిన 100 గొడుగులతో తిరుచ్చి సేవను ప్రధాన అర్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు.

4,460 మంది భక్తుల దర్శనం.. శనివారం సాయంత్రం 6 గంటల వరకు 4,460 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 1,936 మంది నిత్య అన్నదాన పథకం ద్వారా అన్నప్రసాదం స్వీకరించారు. నిత్య అన్నదాన పథకానికి భక్తులు రూ.98,000 విరాళంగా అందించారు. అభిషేకాలు, దర్శనాలు, నిత్య కల్యాణం, వసతి గృహాలు, తలనీలాలు, ప్రసాదాల విక్రయాలు తదితర విభాగాల ద్వారా దేవస్థానానికి మొత్తం రూ.4,14,445

అభివృద్ధి చేస్తున్నాం.. ఆశీర్వదించండి!

- పల్లెపల్లెనా కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమం
- కూటమి అభ్యర్థులు గెలిస్తే గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగవంతం
- మనుబోలు మండలంలో ఎన్నికల ప్రచారంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మనుబోలు,(అక్షర దర్శిని): గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతమవుతాయని ఆయన అన్నారు. మనుబోలు మండలంలోని బద్దెవోలు, పిడూరుపాళెం, వెంకన్నపాళెం గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జెడ్పీటీసీ అభ్యర్థి పొట్టేళ్ల ప్రసాద్‌తో పాటు బద్దెవోలు ఎంపీటీసీ అభ్యర్థి గాలి శాంతిప్రియ సహా మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధులను దారి మళ్లించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని సోమిరెడ్డి విమర్శించారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులను సైతం పక్కదారి పట్టించడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పల్లెల అభివృద్ధికి నిధులను సద్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల ద్వారా నియోజకవర్గానికి పెద్దఎత్తున నిధులు తీసుకొస్తున్నామని వివరించారు. సుమారు రూ.110 కోట్లతో నియోజకవర్గవ్యాప్తంగా త్రీఫేజ్ విద్యుత్ లైన్ల ఏర్పాటుకు సంబంధించిన ఆర్‌డీఎస్ఎస్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రూ.50 కోట్లకు పైగా వ్యయంతో దళితులు, గిరిజనుల ఇళ్లపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే రూ.50 కోట్లకు పైగా నిధులతో సాగునీటి కాలువల వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని, రూ.4.50 కోట్లతో కొలనకుదురు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ

మిగతా 3 లో.......

తాటిపర్తిలో జోరుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి
- సర్వేపల్లిలో ప్రతి చోటా వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి
- వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయండి
- గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన బచ్చల సుమేధ, శ్రీ హనీత్ రెడ్డి

పొదలకూరు,(అక్షర దర్శిని) : సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. పొదలకూరు మండలం తాటిపర్తి గ్రామంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పొదలకూరు మండల వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి బచ్చల సురేష్ కుమార్ రెడ్డి(చిన్ని)సతీమణి బచ్చల సుమేధ, బచ్చల శ్రీ హనీత్ రెడ్డి, తాటిపర్తి బిట్-1 ఎంపీటీసీ అభ్యర్థి ఉయ్యాల ప్రతాప్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు అందాయని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి, పేదల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్‌సీపీకి బలం గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు అందిన సంక్షేమాన్ని గుర్తుచేసుకుని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని బచ్చల సుమేధ కోరారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రజల ఆశీస్సులతో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం

మిగతా 3 లో.......

పోలింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం!

- బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు తరలిన సిబ్బంది

03

తెలుగురాయపురంలో టీడీపీ అభ్యర్థి విస్తృత ప్రచారం..

కలువాయి,(అక్షర దర్శిని):నెల్లూరు జిల్లా కలువాయి మండలం తెలుగురాయపురం గ్రామంలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి కోలా శివజ్యోతిర్మయి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, రానున్న స్థానిక ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి ఎంపీటీసీగా గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని, స్థానిక ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామ్ నారాయణ రెడ్డి, బతుల నారాయణ రెడ్డి, విజయ,శేఖర్, సాయి,రమణ, చిన్న మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్శిని కథనానికి స్పందన

▶▶ బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన అధికారులు

కలువాయి,(అక్షర దర్శిని):అక్షర దర్శిని పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నెల్లూరు జిల్లా కలువాయి మండలం మాదనగారిపల్లి నుంచి కుల్లూరుకు వెళ్లే పాత రహదారిపై ప్రమాదకరంగా మారిన చిన్న బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని అక్షర దర్శిని పత్రిక ప్రజల సమస్యను వెలుగులోకి తెచ్చింది. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు బ్రిడ్జి వద్దకు చేరుకుని తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టడంతో స్థానికులు కొంత ఊరట చెందారు. అయితే బ్రిడ్జి ప్రస్తుత పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. తాత్కాలిక పనులతోనే సరిపెట్టకుండా, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో అక్షర దర్శిని పత్రిక మరోసారి తన బాధ్యతను చాటుకుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

అక్రమ అరెస్టులు, నోటీసులకు భయపడేది లేదు

▶▶ ఓటమి భయంతోనే పోలీసులను అడ్డుపెట్టుకుని కక్ష రాజకీయాలు

▶▶ రుస్తుం మైన్‌తో సంబంధం లేదని ప్రమాణానికి సిద్ధం.. సోమిరెడ్డి సిద్ధమా?

▶▶ మీడియా సమావేశంలో కన్నీటిపర్యంతమైన వాకాటి దంపతులు

పొదలకూరు,(అక్షర దర్శిని):స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. అక్రమ కేసులు, అరెస్టులు, పోలీసు నోటీసులతో భయపెట్టాలని చూస్తే బెదిరే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పొదలకూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ మాజీ ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులరెడ్డి, బిట్--2 ఎంపీటీసీ అభ్యర్థి వాకాటి సంధ్య, నాయకుడు వాకాటి శివారెడ్డి తదితరులు మాట్లాడారు.

ఎన్నికల్లో పోటీ చేస్తేనే నోటీసులా?: వాకాటి శ్రీనివాసులరెడ్డి

వైఎస్సార్‌సీపీ మాజీ ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ తన సతీమణి వాకాటి సంధ్య ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవడంతోనే పోలీసులు నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. ఇన్ని రోజులుగా గుర్తుకురాని అంశాలు ఎన్నికల సమయంలోనే గుర్తుకువచ్చాయా అని ప్రశ్నించారు. తమ కుటుంబంపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తన సోదరుడు వాకాటి శివారెడ్డిని 60 రోజులపాటు జైల్లో ఉంచారని, అయినప్పటికీ అక్రమ అరెస్టులకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎదుర్కొన్న ఇబ్బందులను వివరిస్తూ శ్రీనివాసులరెడ్డి, ఆయన సతీమణి వాకాటి సంధ్య మీడియా సమావేశంలో కన్నీటిపర్యంతమయ్యారు.

సోమిరెడ్డి.. ప్రమాణానికి సిద్ధమా?: వాకాటి శివారెడ్డి

వైఎస్సార్‌సీపీ నాయకుడు వాకాటి శివారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సోమిరెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. రుస్తుం మైన్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఈ విషయంపై వినాయకుడి ప్రతిమ ఎదుట కుటుంబసమేతంగా ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రుస్తుం మైన్ నిర్వాహకుల నుంచి ఎలాంటి డబ్బులు తీసుకోలేదని సోమిరెడ్డి ప్రమాణం చేసేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. తమపై నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

మీ తాటాకు చప్పుళ్లకు భయపడం: అంజాద్

వైఎస్సార్‌సీపీ నాయకుడు అంజాద్ మాట్లాడుతూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆశీస్సులు, పొదలకూరు ప్రజలకు వైఎస్సార్‌సీపీపై ఉన్న అభిమానమే తమకు కొండంత అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. దమ్ముంటే పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయకుండా నేరుగా ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డికి సవాల్ విసిరారు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సర్వేపల్లి ప్రజలు మరోసారి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే సోమిరెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని కక్షసాధింపు రాజకీయాలకు తెరతీశారని ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజాబలంతో ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

యువతే నవభారత నిర్మాణానికి చోదకశక్తి

▶▶ నెల్లూరులో ఘనంగా 'వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027' యూత్ పార్లమెంట్

▶▶ దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి: ప్రముఖుల పిలుపు

నెల్లూరు,(అక్షర దర్శిని):దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, ఉద్యోగాల సాధనకే పరిమితం కాకుండా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని నవ్య ఆవిష్కరణలతో ముందుకు సాగాలని ప్రముఖులు పిలుపునిచ్చారు. నెల్లూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో 'మేరా యువ భారత్' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027' యూత్ పార్లమెంట్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. విక్రమసింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, నారాయణ మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ పి. శ్రీనివాసులు రెడ్డి, నారాయణ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రవిప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

యువతలో నాయకత్వ లక్షణాలే లక్ష్యం

జిల్లా యువజన అధికారి బి. శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడమే యూత్ పార్లమెంట్ ప్రధాన ఉద్దేశమన్నారు. 'వికసిత భారత్--2047' లక్ష్యాన్ని సాధించడంలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నవభారత నిర్మాణంలో యువత వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

నాయకులుగా, ఆవిష్కర్తలుగా ఎదగాలి

విక్రమసింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత ఉద్యోగాల కోసమే కాకుండా నాయకులుగా, ఆవిష్కర్తలుగా ఎదగాలని సూచించారు. పార్లమెంటరీ విధానాలు, చట్టాల రూపకల్పన, సమకాలీన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, వక్తృత్వ నైపుణ్యాలను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

క్రమశిక్షణతోనే విజయాలు

నారాయణ మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ పి. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, సామాజిక స్పృహ ఉన్నప్పుడే యువత సరైన మార్గంలో పయనిస్తుందన్నారు. యువశక్తిని సద్వినియోగం చేసుకుంటే దేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు నాయకత్వ నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు.

అభివృద్ధి పనుల ద్వారా వారి రుణం తీర్చుకుంటున్నానని అన్నారు

మొదటి పేజీ తరువాయి

సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని సోమిరెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద అర్హతను బట్టి రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేలు అందిస్తున్నామని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అర్హత మేరకు ప్రయోజనం కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు. కూటమి అభ్యర్థులను గెలిపించండిసర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు జెడ్పీటీసీ, ఐదు ఎంపీపీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి మరిన్ని అభివృద్ధి నిధులు సాధించుకుందామని సోమిరెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తాటిపర్తిలో జోరుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

మొదటి పేజీ తరువాయి

సాధిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు.తాటిపర్తి బిట్-1 ఎంపీటీసీ అభ్యర్థి ఉయ్యాల ప్రతాప్ రెడ్డిని, పొదలకూరు మండల జడ్పీటీసీ అభ్యర్థి బచ్చల సురేష్ కుమార్ రెడ్డి(చిన్ని)ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో వైఎస్సార్‌సీపీదే హవా

- స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటాం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత

వెంకటాచలం,(అక్షర దర్శిని): సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తామని ఆ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత ధీమా వ్యక్తం చేశారు. శనివారం వెంకటాచలం మండలం చవటపాలెంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కూటమి పాలనపై ప్రజల్లో అసంతృప్తి

కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పూజిత విమర్శించారు. గతంలో టీడీపీకి ఓటు వేసిన వారే ఇప్పుడు వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. మహిళలకు నెలకు రూ.1,500, గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా ప్రజలకు తగిన ఆర్థిక భరోసా కల్పించడం లేదని విమర్శించారు.

బెదిరింపులకు భయపడేది లేదు

సర్వేపల్లి నియోజకవర్గంలో ఏకగ్రీవాల కోసం కూటమి నాయకులు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని పూజిత ఆరోపించారు. అయినప్పటికీ పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎన్నికల బరిలో నిలిచాయని చెప్పారు. ఓటు వేయకపోతే పింఛన్లు తొలగిస్తామని, సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని ప్రజలను బెదిరించడం సరికాదన్నారు. హామీలను నెరవేర్చకుండా మరోసారి ఓట్లు అడగడం సమంజసం కాదని విమర్శించారు.

అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని పూజిత కోరారు. వెంకటాచలం జడ్పీటీసీ అభ్యర్థి డక్కిలి వెంకట రమణమ్మ, చవటపాలెం ఎంపీటీసీ అభ్యర్థి కుడితిపూడి వెంకటేశ్వర్లును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడే మున్సిపల్ ఎన్నికల పోలింగ్

- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది.. పటిష్ట ఏర్పాట్లు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్లా

బుచ్చిరెడ్డిపాలెం,(అక్షర దర్శిని): నెల్లూరు నగరపాలక సంస్థతో పాటు బుచ్చిరెడ్డిపాలెం, ఆత్మకూరు మున్సిపాలిటీల్లో ఆదివారం జరగనున్న ఎన్నికల పోలింగ్‌కు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. శనివారం బుచ్చిరెడ్డిపాలెంలోని డీఎల్ఎన్ఆర్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

పోలింగ్ సామగ్రిని ముందుగానే తనిఖీ చేయాలి

ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ సామగ్రిని ముందుగానే క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. విధులకు కేటాయించిన సిబ్బంది తమ బాధ్యతలను అప్రమత్తంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

ప్రతి ఓటరు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పోలింగ్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదాల సుగుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించండి

- తల్లి గెలుపు కోసం ఇంటింటా తనయుడు ఆదాల మురళి ప్రచారం
- మస్తాన్‌రెడ్డి నగర్, శివాలయం వీధిలో జోరుగా ఎన్నికల ప్రచారం
- హారతులతో ఘనస్వాగతం పలికిన మహిళలు
- అభివృద్ధిని చూసి సైకిల్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి

పొదలకూరు: పొదలకూరు బిట్-1 టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిని ఆదాల సుగుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కుమారుడు, టీడీపీ యువ నాయకుడు ఆదాల మురళి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిషత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పొదలకూరు పట్టణంలోని మస్తాన్‌రెడ్డి నగర్, శివాలయం వీధిలో బీజేపీ నాయకుడు బొడ్డు గురుస్వామితో కలిసి ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల మహిళలు హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆదాల మురళి మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు. తన తల్లి ఆదాల సుగుణమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. మస్తాన్‌రెడ్డి నగర్, శివాలయం వీధితో పాటు బిట్-1 పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జెడ్పీటీసీ అభ్యర్థి కలిచేటి ప్రభాకర్ రెడ్డిని సైతం భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆశీస్సులతో పోటీ చేస్తున్న మండలంలోని టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులందరికీ సైకిల్ గుర్తుపై ఓటేసి మద్దతు ఇవ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధిస్తే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు.మస్తాన్‌రెడ్డి నగర్, శివాలయం వీధిలో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు ఆదాల మురళి, బీజేపీ నాయకుడు బొడ్డు గురుస్వామితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిరదవోలులో సుమలత ప్రచార జోరు..

- అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు!
- సైకిల్ గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించండి..
- బిరదవోలు సెగ్మెంట్ పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

పొదలకూరు,(అక్షర దర్శిని): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ బిరదవోలు ఎంపీటీసీ అభ్యర్థి అన్నలూరు సుమలత జోరు పెంచారు. శనివారం బిరదవోలు గ్రామంలో ఆమె విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు ప్రజల మద్దతు కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా తాను ఎన్నికల బరిలో నిలిచినట్లు ప్రజలకు వివరించారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీస్సులతో బరిలో నిలిచిన అన్నలూరు సుమలత.. బిరదవోలు ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజలు తనపై నమ్మకంతో అవకాశం కల్పిస్తే అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు.. అభివృద్ధికి బాట!

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత బాటలు వేసుకోవచ్చని అన్నారు. తనతోపాటు పొదలకూరు జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలిచేటి ప్రభాకర్ రెడ్డిని కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తే మండల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారంతో ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామనే ధీమాను ఆమె వ్యక్తం చేశారు.

ప్రజల ఆదరణతో విజయమే లక్ష్యంగా ప్రచారం!

బిరదవోలు గ్రామంలో సాగిన ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సుమలతకు మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంతో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే తమ ప్రాధాన్యమని చెబుతూ టీడీపీ శ్రేణులు ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయి.

పెంచలకోనలో వైభవంగా సహస్ర దీపాలంకరణ సేవ

మొదటి పేజీ తరువాయి

ఆదాయం సమకూరింది. ఈ మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో జమ చేసినట్లు అధికారులు తెలిపారు.

నూతన బ్యాటరీ వాహనం ప్రారంభం..

లడ్డూ పోటు నుంచి విక్రయ కౌంటర్‌కు ప్రసాదాలను తరలించేందుకు నూతన బ్యాటరీ వాహనాన్ని కొనుగోలు చేశారు. స్వామివారి సన్నిధిలో వాహన పూజ నిర్వహించి శనివారం నుంచి వినియోగంలోకి తీసుకొచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా క్యూలైన్లు, తాగునీరు, అన్నదానం తదితర ఏర్పాట్లను ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి జనార్దన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

పోలింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం!

నెల్లూరు,(అక్షర దర్శిని): స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నెల్లూరులోని డీకేడబ్ల్యూ కళాశాల నుంచి బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రితో ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన సామగ్రిని సిబ్బందికి అందజేసి, ఆయా కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలతో పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటున్నారు. పోలింగ్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సులు, ఇతర పోలింగ్ సామగ్రి తరలింపుతో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పోలింగ్‌ను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు.

ప్రచారంలో దూకుడు పెంచిన టిడిపి జెడ్పిటిసీ అభ్యర్థి సోనియా

సత్యఎడు అక్షర దర్శిని : స్థానిక సంస్థల ఎంపిటిసి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సత్యవేడు టిడిపి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోనియా తన ఎన్నికల ప్రచార పర్వంలో దూకుడును పెంచారు. మండల పరిధిలోని చిన్నఈటిపాకం మాజీ గ్రామ సర్పంచ్ టిడిపి నాయకుడు గోవిందస్వామి కుమార్తె సోనియా జడ్పిటిసి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగారు. ఇందులో భాగంగా శనివారం టిడిపి మండల అధ్యక్షులు శివకుమార్ నాయుడు,మాజీ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,పరమశివం ఆధ్వర్యంలో పీవీపురం,ఓబుల్ రాజ్ కండ్రిగ,ఆనందపురం ఎస్టి కాలనీ,చమర్తి కండ్రిగ తదితర ప్రాంతాల్లో టిడిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి జడ్పిటిసి అభ్యర్థి సోనియా,ఎంపీటీసీ అభ్యర్థి కవిత విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార ఘట్టంలో అభ్యర్థులకు ఓటర్లు నీరాజనాలు పలుకుతున్నారు.వాడవాడలా కర్పూర హారతులతో,పూలమాలలతో సత్కరించి దిష్టి తీస్తున్నారు. పైగా ఇంటింటికి వెళ్లి జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల్లో తమను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఒక్క అవకాశం ఇచ్చి జడ్పిటిసిగా, ఎంపీటీసీగా గెలిపిస్తే మండలాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. తన తండ్రి గోవింద్ స్వామి కూడా సర్పంచ్గా ఐదేళ్లు చిన్నఈటిపాకం పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేసిన విషయాన్ని జడ్పిటిసి అభ్యర్థి సోనియా గుర్తు చేశారు.జడ్పిటిసిగా ఆదరిస్తే జడ్పీ నిధుల ద్వారా మౌలిక వసతులు కల్పన కోసం సాయి శక్తుల పాటుపడతానన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేల చొరవ చూపుతానన్నారు. మండల అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుపై ఓటు వేసి జడ్పిటిసిగా తనను

గెలిపించాలని ఆమె ఓటర్ల దేవుళ్ళను ప్రాధేయపడ్డారు. జడ్పిటిసి ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదిస్తే ఓటర్ల ఆశలను వమ్ము చేయనని ఈ సందర్భంగా అభ్యర్థి సోనియా స్పష్టం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరపాటి మురళి,షణ్ముగం,ప్రభాకర్ రెడ్డి ,చిట్టిబాబు, రాజేష్, కాలమనాయుడుపేట మాజీ సర్పంచ్ గోవిందస్వామి,రూబెన్,అమాస్ రెడ్డి,మునికుమార్ రెడ్డి , డేవిడ్ రాజ్,చిట్టి రెడ్డి పలువురు కార్యకర్తలు ఉన్నారు.

కూటమి టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి కె. భువనేశ్వరి ప్రచార హోరు

చంద్రగిరి అక్షర దర్శిని : చంద్రగిరి మండలం తొండవాడ గ్రామంలో కూటమి అభ్యర్థి టీడీపీ ఎంపీ టీసీ అభ్యర్థి కె. భువనేశ్వరి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా రాయలపురం, వెంకటంపేట ప్రాంతాల్లో ఆమె విస్తృతంగా పర్యటించి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలుకుతూ ప్రచారంలో

ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్న భువనేశ్వరి, గ్రామ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పన, మహిళా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ సేవ చేసే అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాయలపురం, వెంకటంపేట వీధుల్లో సాగిన ఎన్నికల ప్రచారంతో గ్రామంలో రాజకీయ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

జనసేన నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ముందుకు రావాలి

- చిట్టత్తూరు ఎంపీటీసీ అభ్యర్థి వై. మణికి అండగా నిలవండి
- సాయి కొట్టే పిలుపు

శ్రీకాళహస్తి అక్షర దర్శిని : శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని తొట్టంబేడు మండలం చిట్టత్తూరు ఎంపీటీసీ అభ్యర్థిగా జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న వై. మణికి నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసేన అభిమానులు తమ మద్దతును తెలియజేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సాయి కొట్టే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన వై. మణికి పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో అండగా నిలవాలని, ప్రచార కార్యక్రమాల్లో భాగస్వాములై ప్రజలకు అభ్యర్థి గురించి, పోటీ చేస్తున్న అంశాల గురించి తెలియజేయాలని కోరారు. జనసేన పార్టీ నాయకత్వం,

కార్యకర్తల సమిష్టి కృషి, వీర మహిళల భాగస్వామ్యం, అభిమానుల సహకారంతో ఎన్నికల ప్రచారంలో ఐక్యతను చాటాలని సూచించారు. పార్టీ క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ, పరస్పర సమన్వయంతో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జనసేన కుటుంబంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములై తమ మద్దతును తెలియజేయాలని, చిట్టత్తూరు ఎంపీటీసీ అభ్యర్థి వై. మణి ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని ఆయన కోరారు.

సత్యవేడులో వైకాపా ప్రచార జోరు!

- ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన జెడ్పీటీసీ అభ్యర్థి ఆషాలత

సత్యవేడు అక్షర దర్శిని : స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సత్యవేడు మండలంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. ఈ క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆషాలత తన ప్రచారంలో దూకుడు పెంచారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు.ప్రచారానికి వెళ్తున్న అభ్యర్థులకు స్థానిక ఓటర్లు ఘన స్వాగతం పలుకుతున్నారు. వాడవాడలా కర్పూర హారతులు పట్టి, పూలమాలలతో సత్కరిస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ పరిణామాలతో సత్యవేడులో ఎన్నికల ప్రచారం సందడిగా సాగుతోంది.ఈ సందర్భంగా ఆషాలత మాట్లాడుతూ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఒక్క అవకాశం ఇచ్చి తనను జెడ్పీటీసీగా గెలిపిస్తే మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.తన భర్త గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామ అభివృద్ధికి కృషి చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. జెడ్పీటీసీగా తనకు అవకాశం కల్పిస్తే జెడ్పీ నిధుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చొరవ తీసుకుంటానని హామీ

ఇచ్చారు.మండల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని పేర్కొంటూ, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను జెడ్పీటీసీగా గెలిపించాలని ఆషాలత ఓటర్లను అభ్యర్థించారు.

Publisher, Editor & Owned by: KADIYALA CHINMAYA REDDY, Thatiparthi Village, Podalakur Mandal, Sri Potti Sreeramulu Nellore, Andhra Pradesh 524309. Printed by: VIJAYA GRAPHICS, D.No. 26-3-1993. Chandramouli Nagar, 1st Steet Veda Yapalem, Sri Potti Sreeramulu Nellore, Andhra Pradesh 524004.